ChimataMusic.com
Patha Patala Parnasala

# ఒక వేణు గీతం పలికింది పాటై

చిత్రం: అమ్మాయి మనసు (1981)

పాడినవారు: బాలు

సంగీతం: రాజన్-నాగేంద్ర

గీత రచయిత: మైలవరపు గోపి

---

పల్లవి:

హో..ఆఆ..హ.. ఆఆ..ఆ.ఆ..హో..ఓఓ.. లాలలలాల..ఆ..హో

ఒక వేణు గీతం పలికింది పాటై
ఎద పల్లవించగా.. ఈ వేళ నాలో..ఓ.ఓ

ఒక వేణు గీతం పలికింది పాటై
ఎద పల్లవించగా.. ఈ వేళ నాలో

ChimataMusic.com
Patha Patala Parnasala

చిరుగాలి వీచినా.. చిగురాకు రాలినా
వలపు సంగీతమై కదలాడు నాలో..ఓఓ..ఓ

ఒక వేణు గీతం పలికింది పాటై

చరణం 1:

అలలై బంగారు కలలై.. మిగిలే అందాలు కొన్ని
వనవాటిలోన సెలయేటిలాగ నను తొందరించసాగే
ఎదలో ఏ మూలలోనో.. కదిలే భావాలు కొన్ని
నా గుండె నించి.. లోగొంతు నించి.. నా పెదవి పైకి చేరే..
లాలించే పాటలాగా.. హో

ఒక వేణు గీతం.. పలికింది పా..టై

ఎద పల్లవించగా.. ఈ వేళ.. నాలో

<u>చరణం 2:</u>

హృదయం కోరేది స్నేహం.. స్నేహం నూరేళ్ళ దీపం

మనసున్న మనిషి తోడైన వేళ.. నీదే అందాల లోకం

ప్రణయం వసంతమైతే.. బ్రతుకే పూదోట కాదా

మనసులో.. మాట చూపులో.. తెలిసె ఎందుకో ఇంక మౌనం

ఆ మౌనం ప్రేమ భాష్యం.. ఊ..

ఒక వేణు గీతం పలికింది పాటై

ఎద పల్లవించగా.. ఈ వేళ నాలో

చిరుగాలి వీచినా.. చిగురాకు రాలినా

వలపు సంగీతమై కదలాడు నాలో..హో

ChimataMusic.com
Patha Patala Parnasala

ఒక వేణు గీతం పలికింది పా..టై